ప్రజాశక్తి

గురువారం 20 మార్చి 2025   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పేరుకుపోతున్న చెత్త కుప్పలు

డంబర్ బిన్‌లు లేకపోవటంతో రోడ్లపైనే చెత్త - తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు అనేక సంస్కరణలు అమలు చేస్తున్నా పూర్తి స్థాయిలో ఫలితాలు ఇవ్వట్లేదు. ఇటీవల కాలంలో రోడ్లపై ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనం ఇస్తున్నాయి. ప్రధాన రోడ్లు మినహా అంతర్గత రోడ్లు, కాలనీల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. అన్ని ప్రాంతాల్లో సరిపడా వర్కర్లు లేకపోవటం, డంపర్ బిన్నులు తొలగించటంతో ప్రజలు అదే ప్రదేశంలో చెత్తను పడేస్తున్నారు. రెండు మూడు రోజులపాటు చెత్త రోడ్లపైనే ఉంటుంది. దీంతో వాటి చుట్టుపక్కల నివశించే ప్రజలు తీవ్ర అసౌకార్యనికి గురవుతున్నారు.

గుంటూరులో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. విలీన గ్రామాలతో కలుపుకొని దాదాపు నగర జనాభా 10 లక్షలు ఉంటుంది. కానీ ఆ స్థాయిలో వర్కర్లు సరిపడా లేరు. ఇటీవల డివిజన్ల వారీగా వర్కర్లను రేషనలైజేషన్ చేసినా ఇంకా కొరత ఉందని సంఘాల నాయకులు అంటున్నారు. ఉన్న వారిలోనే ఇతర పనుల్లో కొనసాగుతున్న వారు ఉన్నారు. దాదాపు 140 మంది సిబ్బంది

భాగ్య నగర్‌లో మెయిన్ రోడ్‌లో చెత్తకుప్ప

కంకగుంట గేటు సమీపంలో

శానిటరీ వర్కర్లు, సూపర్‌వైజర్లుగా, ఇతర విభాగాల్లో ఉన్నారు. ఇటీవల కమిషనర్ వారిని వెనక్కి వెళ్లాలని ఆదేశించినా కొద్ది మంది మాత్రమే వెళ్లారు. ఎక్కువ మంది వెనక్కి వెళ్లలేదని సమాచారం. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వారిని వ్యక్తిగత పనుల కోసం వినియోగించుకున్నట్లు తెలిసింది. ప్రజలు ఇంట్లో వ్యర్థాలను వర్కర్లకు నేరుగా ఇవ్వాలని, రోడ్లపై వేయకూడదని చూడాలని నిర్ణయించి, ఆమేరకు రోడ్లపై ఉండే డంపర్‌బిన్ చాలా చోట్ల తొలగించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో వర్కర్లు సేకరించిన చెత్తను డస్ట్ బిన్లలో ఉంచి ట్రాక్టర్ వచ్చే వరకూ వేచి ఉండి ట్రాక్టర్లలో వేయాలి. ఒక్కో ట్రాక్టర్ డంపింగ్ యార్డులో అన్‌లోడ్ చేసి తిరిగి లోడింగ్‌కు రావటానికి కనీసం గంట నుంచి రెండు గంటలకుపైగా సమయం పడుతుందని అంటున్నారు. దీంతో వర్కర్లు అంతసేపు అక్కడే వేచి

▸ 2లో

ఎండిపోతున్న వరిపైరుతో దొడ్లేరులో రాస్తారోకో చేస్తున్న రైతులు, నాయకులు

సాగునీటి కోసం రాస్తారోకో

- పొట్ట దశలో వరి దెబ్బతింటే రూ.లక్షల్లో నష్టపోతామని రైతుల ఆవేదన
- రైతు, కౌలురైతు సంఘాల నాయకుల్ని స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- స్టేషన్‌లోనైనా ఆందోళన చేస్తామని నాయకులు హెచ్చరికతో నీటి విడుదలకు ఎన్‌ఎస్‌పి అధికారుల హామీ

ప్రజాశక్తి - క్రోసూరు

చింతపల్లి సాగర్ కెనాల్ కింద ఎండిపోతున్న పైర్లకు నీరందించి కాపాడాలని డిమాండ్ చేస్తూ మండలంలోని దొడ్లేరు గ్రామంలో రైతులు బుధవారం రైతు, కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా నాయకులు టి.హనుమంతరావు మాట్లాడుతూ మార్చి మొదటి నుండి చింతపల్లి సాగర్ కెనాల్ కిందకు నీరందక వరి పైర్లు ఎండిపోతున్నాయని, అధికార్లకు పలుమార్లు విన్నవించినా నీటి సామర్థ్యం పెంచలేదని, దీంతో నీరు కాల్వ సమీపంలోని పొలాలకే నీరందుతోందని చెప్పారు. సమస్యపై సాగర్ కెనాల్ అధికారులకు రైతులు ఫోన్లు చేసినా స్పందించకపోవడంతో

▸ 2లో

మర్రి రాజశేఖర్ రాజీనామా కలకలం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

శాసన మండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. వైసిపిలో కొంతకాలంగా ఆయన అసంతృప్తితో ఉన్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించి పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన ఆయనకు పార్టీలో అనేక అవమానాలు ఎదురయ్యాయి. 2019 వైసిపి టిక్కెట్ ఇవ్వలేదు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాజశేఖర్‌కు ఎమ్మెల్సీతోపాటు మంత్రి పదవి ఇస్తానని అప్పట్లో వైసిపి అధినేత వైఎస్ జగన్ చిలకలూరిపేట ఎన్నికల ప్రచార సభలో హామీ ఇచ్చారు. కానీ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజశేఖర్‌ను పక్కన పెట్టారు. అంతేగాక 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికైన విడదల రజనీ కూడా రాజశేఖర్‌కు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వలేదు. అయినా నాలుగేళ్లు మౌనంగా ఉన్న రాజశేఖర్‌కు 2023లో అప్పటి సిఎం జగన్ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. తరువాత చిలకలూరిపేటలో అప్పటికే మంత్రి విడదల రజనీపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో ఆమెను చిలకలూరిపేట నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా మార్చి ఎన్నికల్లో పోటీ చేయించారు. అయితే చిలకలూరిపేట నుంచి ఎవరిని పోటీ చేయించాలనే విషయంలో మర్రి రాజశేఖర్‌తో ఏమాత్రమూ సంప్రదించకుండా గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడుకు టిక్కెట్ ఇచ్చారు. ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం



MARRI RAJASEKHAR
MLC
Andhra Pradesh

1-509/9, Lakshmipuram,
Chilakaluripet - 522616,
Palnadu Dist., A.P
Mobile : 94402 57383

To
The Hon'ble Chairman ,
AP Legislative Council,
Velagapudi.

Respected Sir,

I hereby tender my resignation of my seat in the house with effect from 19-3-2025

Yours faithfully
MARRI RAJASEKHAR 19/3/25
Member of the Legislative Council

పాలైన తరువాత తిరిగి మాజీ మంత్రి విడుదల రజనిని మళ్లీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించారు. దీంతో తీవ్ర అసంతృప్తి గురైన మర్రి రాజశేఖర్ కొంత కాలంగా పార్టీ కార్యక్రమాల్లో అంటీముట్టనట్లు ఉంటున్నారు. అయినా పార్టీ అధిష్టానం గత ఆరునెలలుగా ఆయనను పిలిచి ఎప్పుడూ మాట్లాడలేదు. అంతేగాక జగన్ను కలిసేందుకు ఆయన అపాయింట్‌మెంట్ కోరినా ఇవ్వలేదు. దీంతో ఆరు నెలలగా పార్టీకి క్రమంగా దూరమయ్యారు. తాజాగా తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఇదిలా ఉండగా రాజశేఖర్ తన పదవితోపాటు పార్టీకీ రాజీనామా చేశారనే వార్తలు సామాజిక మాధ్యమాల్లో రావడంతో వివరణ కోసం మర్రి రాజశేఖర్‌ను 'ప్రజాశక్తి' సంప్రదించగా తాను పార్టీకి రాజీనామా చేయలేదని, ఈ వివరాలపై గురువారం మీడియాతో మాట్లాడతానని చెప్పారు.

పత్తి వ్యాపారి ఆత్మహత్య

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

అప్పుల పాలైన పత్తి వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పాత మల్లయపాలెంలో బుధవారం జరిగింది. ఎస్ఐ నాగేంద్ర వివరాల ప్రకారం.. పాతమల్లయపాలెం గ్రామానికి చెందిన కాసు నాగిరెడ్డి (56) వ్యవసాయంతోపాటు పత్తి కమీషన్

వ్యాపారం చేస్తుంటాడు. బుధవారం ఉదయం గ్రామ పరిధిలోని సాగర్ కాలువ సమాధుల వద్ద చనిపోయి ఉన్నాడని కొందరు చెప్పడంతో మృతుని భార్య వెళ్లి చూశారు. మృతదేహం పక్కనే పురుగు మందు డబ్బా ఉండడంతో ఆత్మహత్యగా భావిస్తున్నారు. పదేళ్లుగా పత్తి వ్యాపారం చేస్తున్న నాగిరెడ్డి శ్రీకాకుళం జిల్లా భీమిలి మండలం దిమ్మిడిజోల గ్రామ పరిధిలోని రైతుల వద్ద పత్తిని కమీషన్ ద్వారా బొమ్మ కొండారెడ్డికి ఇప్పించాడని, ఆ డబ్బులు, కమీషన్ తాలుకు రూ.43 లక్షలు రావాల్సి ఉందని మృతుని భార్య తెలిపారు. కొంత కాలం నుడి రైతులు కాసు నాగిరెడ్డికి ఫోన్ చేసి డబ్బు అడుగుతున్నారని, వాటికోసం కొండరెడ్డి సంప్రదిస్తే డబ్బు

▸ 2లో

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.24 (గురువారం - సాయంత్రం)

సహర్ : 4.55 (శుక్రవారం - ఉదయం)

విద్యుత్ భారాలపై ఉద్యమాలు

'విద్యుత్ షాకులు' బుక్‌లెట్ ఆవిష్కరణలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి నేతాజి

ప్రజాశక్తి-గుంటూరు

ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్‌మీటర్ల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపటానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి అన్నారు. బుధవారం బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జగన్ సర్కారుపోయి... బాబు ప్రభుత్వం వచ్చినా... 'విద్యుత్ షాకులు' టైటిల్‌తో రూపొందించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతాజి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలం బిస్తోందని, ప్రజలు వైసిపిని ఓడించి, టిడిపి కూటమిని గెలిపించారని, 9 నెలల కూటమి పాలనలో జగన్ విధానాలనే మరింత తీవ్రంగా అమలు చేస్తోందని అన్నారు. ముఖ్య ంగా విద్యుత్ ఒప్పందాలు, ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ చంద్రబాబు, లోకేష్, ప్రస్తుతం మంత్రులుగా ఉన్న అనేక మంది కోర్టుకు వెళ్లారన్నారు. రూ.35 వేల కోట్లు సర్దుబాటు చార్జీల పేరుతో గత ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసిందని, అదానితో ఒప్పందాలు కుదుర్చుకొని స్మార్ట్ మీటర్లు బిగించి మరింత భారాలు మోపటానికి కారణం అయ్యిం దన్నారు. నాటి విధానాలను వ్యతిరేంకించిన కూటమి నాయకులు నేడు అవే విధానాలు అనుసరిస్తున్నారని, అదానీతో ఒప్పందాన్ని కొనసాగిస్తు న్నారని విమర్శించారు. ఛార్జీలు తగ్గించకపోగా అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే రెండు విడతలుగా ప్రజలపై రూ.15,485 కోట్ల భారం వేసిందన్నారు. అంతేకాకుండా 2024-25 సంవత్సరానికి సంబంధించి సర్దుబాటు ఛార్జీల ప్రతిపాదనను సిద్ధం చేసిందన్నారు. అదానితో ఒప్పందంలో అవినీతి జరిగినా ఒప్పందాలను రద్దు చేయటంగానీ, అదానీపై చర్యలు గానీ తీసుకోవట్లేదని తెలిపారు. అదానీతో అనేక దేశాలు ఒప్పందాలను రద్దు చేసుకున్నాయని, ఎపిలో మాత్రం రద్దు కాలేదని అన్నారు. దీనివల్ల రానున్న కాలంలో దాదాపు రూ.1.10 లక్షల కోట్లు భారం ప్రజలపై పడనుందని చెప్పారు. విద్యుత్ ఒప్పందాలు, ప్రభుత్వ విధానాలు, ప్రజలపై భారాలపై సమగ్ర వివరాలతో బుక్‌లెట్ రూపొందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం.రామారావు, ఈమని అప్పారావు పాల్గొన్నారు.

పేరుకుపోతున్న చెత్త కుప్పలు

(మొదటి పేజీ తరువాయి)

ఉండాల్సిందే. డ్యూటీ సమయం ముగిసినా అనేక మంది వర్కర్లు అక్కడే వేచి ఉండాల్సి వస్తోంది.

ఉదయం 5.30కు పనిలో చేరిన వర్కర్లు సాధారణంగా మధ్యాహ్నం రెండు, రెండున్నర గంటలకు విధులు ముగించుకోవాలి. కొన్నిచోట్ల డంబర్ బిన్‌లు లేకపోవటం, ట్రాక్టర్లు రాకపోవటంతో సాయంత్రం నాలుగు, ఐదు గంటలసేపు వేచి ఉండాల్సి వస్తోంది. లేదంటే డస్ట్ బిన్లలో అక్కడే వదిలేసి వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించకుండానే డంబర్ బిన్‌లు తీసేయటంతో లక్ష్యం నెరవేరట్లేదు. చాలాచోట్ల డంబర్ బిన్‌లు ఉన్న ప్రదేశాల్లోనే చెత్త వేస్తున్నారు. దీంతో వర్కర్లు సేకరించిన చెత్త, ప్రజలు వేసిన చెత్త కలిపి పెద్ద ఎత్తున పేరుకుపోతున్నాయి. మరోవైపు చెత్త తరలించే ట్రాక్టర్ల నిర్వహణ సక్రమంగా లేదు. కనీసం పంక్చర్ పడితే వెహికల్ షెడ్‌లో పంక్చర్ వేసే పరిస్థితి లేదు. సామాన్లు లేకపోవటంతో డ్రైవర్లు బయట పంక్చర్లు వేయిస్తున్నారు. గత 10-15 ఏళ్లుగా నగరంలో దాదాపు 250 మంది బదిలీ వర్కర్లు రోజువారీ వేతనంపై పనిచేస్తున్నారు. పని ఉన్న రోజే వీరికి వేతనం ఇస్తారు. లేని రోజు జీతం లేనట్లే. వర్కర్ల కొరత ఉన్న నేపథ్యంలో బదిలీ వర్కర్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సంఘాలు కోరుతున్నాయి.

పత్తి వ్యాపారి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వకపోగా అతనితోపాటు అతని సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి కూడా కోర్టులో కేసేస్తానంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పత్తి రైతులకు సమాధానం చెప్పలేని నాగిరెడ్డి మంగళవారం ఉదయం 11 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లాడని, ఇప్పుడు చనిపోయాడని తెలిపారు. ఇదిలా ఉండగా మృతదేహం పక్కన సూసైడ్ నోట్ దొరికింది. తన మృతికి కారణమైన వారి పేర్లు, ఫోన్ నంబర్లనూ అందులో రాసి ఉన్నట్లు తెలిసింది. మృతుని భార్య రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు కాగా వారికి వివాహాలయ్యాయి.


లభ్యమైన సూసైడ్ నోట్

సాగునీటి కోసం రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళనకు పూనుకున్నట్లు తెలిపారు. ఎకరాకు రూ.30 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారని, ఒక్కొక్కరు 5-10 ఎకరాలు సాగు చేశారని, పొట్ట దశలో ఉన్న పైరుకు నీరందకుంటే ఒక్కో రైతు రూ.లక్షల్లో నష్టపోతారని తెలిపారు. మధ్యాహ్నం మొదలైన ఆందోళన మూడు గంటల పాటు కొనసాగడంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న నాయకులు ఆవుల ఆంజనేయులు, రావెల్ల వెంకటేశ్వర్లు, తిమ్మిశెట్టి హనుమంతురావును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గంటన్నర తర్వాత సొంత పూచీకత్తుపై విడదల చేశారు. స్టేషన్‌లో నాయకులను సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు పరామర్శించారు. నీటి విడుదలపై స్పష్టమైన హామీ ఇవ్వకపోతే పోలీస్‌స్టేషన్‌లో కూడా బైఠాయించి నిరసన కొనసాగిస్తామని చెప్పడంతో గురువారం సాయంత్రానికి నీరు విడుదల చేస్తామని ఎన్ఎస్‌పి ఎఇ బట్టి శ్రీనివాసరావు హామీనిచ్చారు.

ఎండిన పైరును చూపుతున్న రైతు

డీ అడిక్షన్ సెంటర్ల బలోపేతానికి చర్యలు

జిజిహెచ్, ఎయిమ్స్‌లో కేంద్రాలను సందర్శించిన ఉన్నతాధికారులు

ప్రజాశక్తి మంగళగిరి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్), మంగళగిరి ఎయిమ్స్‌లోని డ్రగ్స్ డి-అడిక్షన్ సెంటర్లను ప్రొహిబిషన్ - ఎక్సైజ్ కమిషనర్, డైరెక్టర్ నిశాంత్ కుమార్, ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ బుధవారం సందర్శించారు. డి-అడిక్షన్ వార్డుల్లోని బాధితులతో మాట్లాడారు. వ్యసనాన్ని వైద్య సమస్యగా కాకుండా సమగ్ర పరిష్కారాలు అవసరమయ్యే సామాజిక సవాలుగా పరిష్కరించడం అవసరమని చెప్పారు. కేంద్రాల ప్రభావాన్ని మెరుగుపరచడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, మందులు, వైద్య పరికరాలపై ఆయా కేంద్రాల్లోని నిపుణులను సూచనలు కోరారు. రాష్ట్రంలోని 25 డ్రగ్స్ డి-అడిక్షన్ సెంటర్ల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. రోగి పురోగతిని ట్రాక్ చేయడానికి, ఇప్పటికే ఉన్న వెబ్ అప్లికేషన్‌కు సాంకేతిక సహాయాన్ని అందించడానికి ఐటీ అప్లికేషన్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం తన కొత్త ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం ధరపై 2 శాతం సెస్సును ప్రకటించినట్లు తెలిపారు.

జిజిహెచ్‌లోని బాధితులతో మాట్లాడుతున్న అధికారులు

బలితీసుకున్న బెట్టింగులు

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బెట్టింగ్ యాప్‌ల వలలో చిక్కుకున్న యువకుడు చివరికి ఉరేసుకున్నాడు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో బుధవారం వెలుగు చూసిన ఘటనపై పోలీసుల వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా బల్లికురవ మండలం ఎస్ఎల్ గుడిపాడు గ్రామానికి చెందిన బండ్ల హనుమంతరావు (26)కు నరసరావుపేట మండలం పమిడిమర్రుకు చెందిన యువతితో నాలుగు నెలల క్రితం వివాహమైంది. హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్న హనుమంతరావు ఇటీవల ఆ ఉద్యోగం చేయలేనని చెప్పి స్వగ్రామమైన ఎస్ఎల్ గుడిపాడుకు వచ్చాడు. మంగళవారం తన భార్యను తీసుకుని పమిడిమర్రుకు వచ్చాడు. అనంతరం తాను హైదరాబాదు వెళ్తుతన్నాని చెప్పి నరసరావుపేటకు వచ్చాడు. ఇక్కడే వినుకొండ రోడ్డులోని ఓ లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నాడు. రాత్రి 11 గంటలకు లాడ్జి నిర్వాహకులు గది వద్దకు వెళ్లి ఎంత పిలిచినా బదులు లేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారొచ్చి తలుపులు పగలగొట్టి చూడగా గదిలో ఉరికి హనుమంతరావు మృతదేహం వేళ్లాడుతోంది. దీంతో మృతుని కుటుంబీకులకు పోలీసులు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానియ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మరోవైపు భర్త మృతి వార్త తెలుసుకున్న భార్య తానూ ఆత్మహత్యాయత్నం చేశారు.

ఉరికి వేళ్లాడుతున్న యువకుని మృతదేహం

గ్రేడ్-3 ఎఎన్ఎంలకు ప్రమోషన్లు

ప్రజాశక్తి-గుంటూరు : గ్రేడ్ 3 ఏఎన్ఎంలకు పదోన్నతులను కల్పించినందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయక్ష్మికి ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు బుధవారం డిఎంహెచ్ఒను ఆమె ఛాంబర్‌లో ఏపీ ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంటసాల శ్రీనివాసరావు, ఏఎన్ఎం సంఘ నాయకులు శ్రీవాణి, అరుణ, పదోన్నతి పొందిన ఏఎన్ఎంలతో కలిసి డిఎంహెచ్ఒను సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సుకుమార్, నగర అధ్యక్షులు ఎస్పీఎస్ సూరి తదితరులు పాల్గొన్నారు.

వాగులో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - పెదనందిపాడు : స్థానిక నల్లమడ వాగు వంతెన సమీపంలో సుమారు 50 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి వాగు నీటిలో పడి మృతి చెందాడు. మృతుని వంటిఒపై నీలం రంగు ఫుల్ హ్యాండ్స్ టీ షర్టు, నీలం రంగు జీన్స్ పాంట్ ఉన్నాయి. మతదేహాన్ని పోలీసులు బాపట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వివరాలు తెలిసినవారు 9440900872, 9676327106 నంబర్లకు సంద్రపించాలని ఎస్ఐ మధు పవన్ కోరారు.

పంటల కోతల అనంతరం యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి - పెదనందిపాడు : పంటల కోతల అనంతరం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై మండలంలోని కట్రపాడులో రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకటలక్ష్మి పలు అంశాలను వివరించారు. రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని, పచ్చిరొట్ట పైరుల సాగు చేయాలని చెప్పారు. ఏవో బి సుధారాణి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఫారెస్ట్రీ విభాగంలో జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వృక్ష, సూక్ష్మజీవ, ఫారెస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో న్యూ పర్స్పెక్టివ్ ఇన్ ఫారెస్ట్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ అండ్ క్లైమేట్ చేంజ్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఇన్‌ఛార్జి విసి కె.గంగాధరరావు మాట్లాడుతూ అడవుల సంరక్షణలో నేల, నీరు కలుషితం కాకుండా కాపాడాలని, కనీసం 18 శాతం వర్షపు నీరు భూమిలో ఇంకిపోయేలా చూడాలని సూచించారు. అడవుల వృద్ధిలో మొక్కలు, జంతువుల మధ్య సమతుల్యం ఉండాలన్నారు. ఇన్చార్జి రెక్టార్ రత్న షీలామణి మాట్లాడుతూ మొక్కలు, జంతువుల మధ్య సమతుల్యత పాటించాలని అడవులను పెంచేటప్పుడు పక్షులతో పాటు జంతువులకు ఆవాసయోగ్యమైన మొక్కలను పెంచాలని సూచించారు. ఐఎఫ్ఎస్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ సాధారణంగా వాతావరణం పరిరక్షణకు మూడవ వంతు అడవులు ఉండాలని కానీ నేడు 23 శాతం మాత్రమే ఉన్నాయన్నారు 33 శాతం అడవులు విస్తీర్ణం పెంచడానికి ప్రయత్నించాలని సూచించారు. భౌగోళికంగా భారతదేశం 2.4 శాతం ఆక్రమించిందని కానీ జీవవైవిద్య పరంగా 8.4 శాతం ఉన్నామని వివరించారు. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్త డాక్టర్ ఎల్. రాసింగం, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ భారతి పాటీల్ వాతావరణ పరిరక్షణ పద్ధతులు, వాటిలో ప్రస్తుతం నూతన విధానాలను తెలియజేశారు. సదస్సుకు కె.మల్లికార్జున వహించగా ఫారెస్ట్రీ విభాగం అధ్యాపకులు డాక్టర్ వైఆర్ కె ఆర్ తిరుపతిరావు, డాక్టర్ పి.సత్యనారాయణ రాజు, ప్రొఫెసర్ ఎస్ఎం ఖాసిం, డాక్టర్ బాబు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మదన్ కుమార్, డాక్టర్ బాలరాజు, పరిశోధకులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి రుణాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం ప్రజల జీవనోపాదులను మెరుగుపర్చి పేదరికాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలకు, పరిశ్రమల ప్రోత్సాహానికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధ్యక్షతన డిసెంబరు త్రైమాసికంకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటీవ్ కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం (డీఎల్ఆర్సీ) సమావేశం నిర్వహించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2024-25లో భాగంగా 2024 డిసెంబరు 31 త్రైమాసికం వరకు సాధించిన పురోగతి వివరాలను కలెక్టర్‌కు లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్‌రెడ్డి తెలియజేశారు. వ్యవసాయరంగానికి రూ.13,613.86 కోట్ల రుణలక్ష్యానికి రూ.12,565.67 కోట్లు (92.30శాతం), ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 9,495.21 కోట్లు రుణలక్ష్యానికి రూ.8,792.15 కోట్లు (92.59 శాతం) మొత్తంగా ప్రాధాన్యతా రంగానికి రూ. 24,501.93 కోట్ల రుణ లక్ష్యానికి రూ. 21,855.44 కోట్ల (89.19 శాతం) సాధించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలు పీఎంఎస్‌బీవై క్రింద 54,883 మంది నమోదు చేసుకోగా, పీఎంజేజేబీవై క్రింద 27,452 మంది నమోదు చేసుకున్నారన్నారు. పీఎం విశ్వకర్మ పథకంలో 2025 మార్చి 7 నాటికి 417 మందికి, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా 1041 మందికి రుణాలు ఇచ్చినట్లు, పీఎంఈజీపీ పథకం ద్వారా 112 మంది, పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా 31 మంది లబ్ధిదారులకు రుణాలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోను ఒక పారిశ్రామికవేత్త నినాదంతో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో రాయితీతో స్వయం ఉపాధి పథకాల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నందున దీనికి అనుగుణంగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. కౌలు రైతులకు తప్పనిసరిగా అన్ని బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. కౌలు రైతులకు రుణాలు మంజురులో చాలా బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించటంలో వెనుకబడి ఉన్నాయన్నారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను గమనించి వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ పంటలు సాగు చేస్తున్న కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. భూ యజమానులకు కాకుండా పొలం సాగు చేస్తున్న కౌలు రైతులకు మాత్రమే పంట రుణాలు బ్యాంకర్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో డీసీసీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ డీజీఎం, రీజనల్ హెడ్ ఎస్ జవహర్, ఆర్బీఐ ఎల్డీఓ నవీన్ చిరినేల్లి, నాబార్డు డీడీఎం జి శరత్‌బాబు, లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), NARASARAOPET
SOP 5/2025

Between :
Perumala Lakshmi and others...Petitioners
Vs
The Depot Manager, APSRTC, Narasaraopet and another... Respondents

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనర్స్ సదరు రెస్పాండెంట్స్‌పై దాఖలు చేసుకొని యున్నారు. సదరు పిటీషనర్స్‌కు సక్సెషన్ సర్టిఫికెట్ జారీ చేయుటకు ఎవరికైనా అభ్యంతరాలు వున్నచో ది.10-4-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో ఎవరికి ఎటువంటి ఆక్షేపణలు లేనట్లుగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదా : 10-4-2025 — ఇట్లు
ఎం.హరీష్‌కుమార్,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ : 9000727483.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
S.O.P. No. 89 / 2024

Between:
Bysani Dhanalakshmi, D/o.Maddula Lakshmi Prasad Rao, W/o.B.Narasimha Rao, R/o. D.No.8-3-231/A/321/322, Sri Krishna Nagar, Yousuf Guda, Hyderabad. ...Petitioner
And
Employees Provident Fund Organisation Regional Office, Guntur & Others ...Respondents
To,
R-1: Employees Provident Fund Organisation Regional Office, Bhavishya Nidhi Bhavan, 3rd Line, Krishna Nagar, Guntur.
R-2: M/s.Dr.Pinnamaneni Siddardha Institute of Medical Sciences and Research Foundation, Chinna Avutapalli, Gannavaram Mandal, Krishna District.

పైనెంబర్ యస్.ఓ.పి.ని ఈ పిటీషనరు పేరుతో **రూ. 3,49,380/-**లకు **Succession** సర్టిఫికేట్ ఇప్పించమని పై నెంబరు యస్.ఓ.పి.ని దాఖలు చేయగా శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.02-04-2025**కి వాయిదా వేసినారు. కావున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నవారు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**.లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలయును లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

B. VIJAYA KRISHNA
Advocate for Petitioner, Guntur

మహారాజశ్రీ 7వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 40/2024

Between:
Dasari Veera Venkata Ramana, Son of Satyanarayana, Hindu, aged 54 years, resident of Door No. 40-14-7/1, Manglavarapu peta, Rajamahendravarm, E.G.Dist., ***...Plaintiff***
AND
Vura Naga Venkata Siva Sai Krishna, Son of Subbaramayya, Hindu, aged 48 years, resident of Door No. 3-437/1, 8th Lane, Pandripuram, Chilakaluri peta, Guntur District. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-4-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి — **కె.భరణికుమార్**
18-3-2025 — అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ తెనాలి అదనపు సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. No. 79/2021 in I.P. No. 20/2021

సిరమా కళ్యాణ్‌బాబు .... పిటీషనర్
మరియు
షేక్ నయూబ్ అండ్ 19 ఇతరులు .... రెస్పాండెంట్స్
R18) బెలా రామాంజనేయులు @ బయ్యాల రామాంజనేయులు, S/o అంకన్న, అనంతపురము
R19) పొలిశెట్టి రవికుమార్ S/o పెద రామారావు, అనంతపురము.
R20) బత్తుల సుజాత W/o రామారావు, అనంతపురము.

పై నెంబరు పిటీషన్‌లో R18, R19, R20 మీరు ఉద్దేశ పూర్వకంగా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు నిమిత్తం ది. 4-4-2025 తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించ గలరని ఇందుమూలంగా తెలియజేయట మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 4-4-2025 — ఇట్లు
జి.భాస్కరరావు,
అడ్వకేట్, తెనాలి.

గ్రామ పంచాయతీ కార్యాలయము- హనుమాన్‌పాలెం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 03/2025 — **తేది:- 19-03-2025**

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, హనుమాన్‌పాలెం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 24-03-2025 ఉదయం 10-30 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు ఉదయం 11-30 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2025-2026 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2025-2026 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- కె.హరిబాబు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, హనుమాన్‌పాలెం

గ్రామ పంచాయతీ కార్యాలయము- బొమ్మువానిపాలెం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 02/2025 — **తేది:- 19-03-2025**

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, బొమ్మువానిపాలెం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 24-03-2025 మధ్యాహ్నం 2-00 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 3-30 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2025-2026 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2025-2026 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- ఎం.జగదీష్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, బొమ్మువానిపాలెం

గ్రామ పంచాయతీ కార్యాలయము- దావులూరుపాలెం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 04/2025 — **తేది:- 19-03-2025**

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, దావులూరుపాలెం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 25-03-2025 ఉదయం 10-30 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు ఉదయం 11-30 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2025-2026 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2025-2026 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- కె.హరిబాబు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, దావులూరుపాలెం

గ్రామ పంచాయతీ కార్యాలయము- అన్నవరం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 06/2025 — **తేది:- 19-03-2025**

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, అన్నవరం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 25-03-2025 ఉదయం 11-00 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2-00 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2025-2026 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2025-2026 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- కె.శంకరయ్య,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, అన్నవరం

పొన్నూరు పురపాలక సంఘము వారి
బహిరంగ వేలము ప్రకటన

Lr. Roc.No. 39/2020/A1 — **Dt : 19-3-2025**

పొన్నూరు పురపాలక సంఘమునకు సంబంధించి 2025-26 సంవత్సరం అనగా ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఈ దిగువ తెలిపిన మార్కెట్ వగైరాల యందు ఆశీలు వసూలు చేసుకొను హక్కును గుంటూరు జిల్లా గెజిట్ నెం.26, తేది. 19-03-2021 మేరకు ప్రచురించబడిన నోటిఫికేషన్ నందలి నియమ నిబంధనలు మేరకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో తేది. 26-03-2025 బుధవారం ఉదయం గం.11.00లకు బహిరంగ వేలం నిర్వహించబడును. అనివార్య కారణంల వలన వాయిదా పడినచో తదుపరి పని దినములలో కమీషనరు గారిచే గానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును.

వ.నెం.	పాట వివరము	వేలమునకు ముందు చెల్లించ వలసిన దరావత్తు రూ.	కమీషనరు/తహశీల్దార్ వార్లచే జారీ చేయబడిన ఆస్థి విలువ ధృవపత్రము రూ.	పాటలో పాల్గొనుటకు ప్రవేశ రుసుము (నాన్ రిఫండబుల్ రూ.)
1)	కూరగాయల మార్కెట్టు	రూ.3,00,000/-	రూ.15,00,000/-	రూ.5,000/-
2)	సంద్రీ మార్కెట్టు	రూ.2,00,000/-	రూ. 10,00,000/-	రూ.5,000/-
3)	మాంసము మార్కెట్టు	రూ. 75,000/-	రూ.2,00,000/-	రూ.3,000/-
4)	చేపల మార్కెట్టు	రూ. 20,000/-	రూ. 50,000/-	రూ.2,000/-
5)	జంతు వధశాల	రూ. 20,000/-	రూ.50,000/-	రూ.2,000/-

పాటలో పాల్గొనదలచిన వారు శ్రీయుత కమీషనరు గారిచే గాని లేదా మండల రెవిన్యూ అధికారివారిచే గాని జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికెట్ మరియు ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ (సదరు ఆస్థిపై ఏ విధమైన తనకాలు లేవని సబ్ రిజిష్టారు వారిచే జారీ చేయబడిన ఇ.సి.) మరియు సదరు ఆస్థిపై సంబంధించి ఏ విధమైన వివాదాలు లేవని వ్యక్తిగత ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు నకలుతో పాటకు ముందుగా దరావత్తు నగదు, ప్రవేశ రుసుము చెల్లించి మరియు గజిట్ నోటిఫికేషన్ నందలి షరతులను పూర్తిగా చదువుకొని లేదా చదివించుకొని వేలం పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేడమైనది.

గమనిక :- వేలం షరతులను ఆఫీసు పనిచేయు వేళల యందు రెవిన్యూ విభాగములో తెలుసుకొనవచ్చును.

సం॥ కమీషనరు
పొన్నూరు పురపాలక సంఘం

గుంటూరు నగరపాలక సంస్థ

"ఇ" ప్రొక్యూర్మెంటు టెండరు ప్రకటన

ఇ.టి. నెం 71 /2024-25 — **తేది. 19-03-2025**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా షార్ట్ టెండర్ పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్స్ 71 /2024-25 .

మొత్తం పనుల సంఖ్య	-	11
అంచనాలు మొత్తం	-	52,50,000
పని వివరములు	-	రోడ్లు, కాలువలు మరియు ఇతర పనులు
టెండరు బిడ్లు కనపడు తేది	-	19 -03 -2025 ఉ॥ 10:30 గం॥లకు
టెండరు బిడ్లను వేయుటకు ఆఖరు తేది	-	24-03-2025 సా॥ 3:00 గం॥లకు
టెండరు బిడ్లను తెరచు తేది	-	24-03-2025 సా॥ 3.30 గం॥లకు

సం॥ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
నగరపాలక సంస్థ గుంటూరు

మహారాజశ్రీ తెనాలి అదనపు సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 20/2021

సిరమా కళ్యాణ్‌బాబు .... పిటీషనర్
మరియు
షేక్ నయూబ్ అండ్ 19 ఇతరులు .... రెస్పాండెంట్స్
R18) బెలా రామాంజనేయులు @ బయ్యాల రామాంజనేయులు, S/o అంకన్న, అనంతపురము
R19) పొలిశెట్టి రవికుమార్ S/o పెద రామారావు, అనంతపురము.
R20) బత్తుల సుజాత W/o రామారావు, అనంతపురము.

పై నెంబరు పిటీషన్‌లో R18, R19, R20 మీరు ఉద్దేశ పూర్వకంగా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు నిమిత్తం ది. 4-4-2025 తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయట మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 4-4-2025 — ఇట్లు
జి.భాస్కరరావు,
అడ్వకేట్, తెనాలి.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుజిల్లా, తెనాలి మండలం, జగ్గడిగుంటపాలెం గ్రామ కాపురస్తులు దొడ్డక పోతురాజు గారి కుమారుడు కృష్ణ ప్రసాద్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.యస్. నెం.128/2025లో ఐ.ఎ.నెం.660/2025 పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు ఇంజక్షన్ ఇచ్చి యున్నారు. సదరు ఆర్డరు ప్రకారం ఆస్తులను ఎటువంటి అన్యాక్రాంతం చేయరాదు. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థులను దొడ్డక పోతురాజు వగైరాలు కలసి ఇతరులకు తాకట్టు మరియు అమ్మజూపుతున్నట్లు నాక్లయింటుకు తెలియవచ్చినది. ఎవరైనా అడ్వాన్సులు ఇచ్చినను మరియు కొనుగోలు జరిపిన యెడల నష్టపోగలరని మరియు సదరు వ్యవహారములు ఏమైనను నాక్లయింటుకు వున్న హక్కులను బద్దపర్చ జాలవని ఈ దిగువ మూడు షెడ్యూల్సు ఆస్థులను ఎవరైనా తాకట్టు పెట్టిన, కొనుగోలు చేసిన నా క్లయింటు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచున్నాము.

షెడ్యూలు

Item 1: Guntur District, Tenali Sub District, Jaggadaguntapalem Gram panchayat, Chinaravuru Village D.No. 335/3-Ac.1-07 cents, in D.No. 335/6 Ac. 0-54 cents, in D.No. 335/7 -- Ac. 0-50 cents and D.No. 335/8 - Ac. 1-98 cents, D.No. 336/2 Ac. 0 - 13 cents, D.No. 336/2B -AC 0.57 cents total
extent of Ac. 4-79 cents in that Ac.0-87 cents in this Ac. 0-43 1/2 cents of agricultural land. I got half of the unpartitioned share of Ac. 0-43 1/2 cents is bounded by:
East : Property of Myla Satyavani
South : Property of Akkala Narasimha Rao and others
West : Irrigation canal
North: Tadiboina Nagendramma's property
Within these boundaries an extent of Ac.0-43:1/2 cents of agricultural land.

Item No.2:
Guntur District, Guntur Sub District, Jaggadaguntapalem Gram Panchayat, D.No. 100/2 an extent of 343 sqyds in that 171 1/2 sq. yds of house with door No. 2-143/1 is bounded by:
East: Property of Katupalli Venkateswarlu
South : Property of Konda Venkateswarlu
West : Property of Dulla Veeraiah
North : Property of Doddaka Pothu Raju
Within these boundaries an extent of 171 1/2 sq. yds of house with door No. 1-143/1.

Item No.3 :
Guntur District, Guntur. Sub District, Jaggadaguntapalem Gram Panchayat, D.No. 100/2 an extent of 162.5 sq. yds of vacant land is bounded by:
East: Property of Katupalli Venkateswarlu
South : Property of Doddaka Pothu Raju
West : Property of Dulla Samba Siva Rao
North : Property of Myla Vidhevamma
Within these boundaries an extent of 162.5 sq. yds of vacant land.

జంధ్యాల శివ గణేష్
న్యాయవాది, తెనాలి
7893096453

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న 12వ వార్డు ప్రజలు, సిపిఎం నాయకులు

తాగునీటి సమస్యపై సిపిఎం వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని 12వ వార్డు తూర్పు మాలపల్లిలోని కొత్తకాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల ఆ వార్డులో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించగా స్థానికులు అనేక సమస్యలను తమ దృష్టికి తెచ్చారని, వీటిల్లో నీటి సమస్య ప్రధానంగా ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానికులతో కలిసి కమిషనర్‌కు బుధవారం విన్నవించామని, 10-15 రోజుల్లో సమస్య పరిష్కారానికి కమిషర్ హామీనిచ్చారని, అప్పటి వరకూ ట్రాక్టర్లతో సరఫరా చేస్తామని చెప్పారని వెంకటేశ్వర్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినవారిలో సిపిఎం నాయకులు ఎస్.బాబు, స్థానికులు ఉన్నారు.



ప్రారంభమైన కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు, సిబ్బంది

రైతుసేవా కేంద్రాల్లో శనగల కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలోని రైతుసేవా కేంద్రాల్లో శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి టి.శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ 2024-25 సంవత్సరంలో శనగ పంట వేసిన రైతులను ఇ-క్రాప్ ద్వారా నమోదు చేశామని, వీరిలో పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలనుకున్నవారు సంబంధిత రైతుసేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని సూచించారు. క్వింటాళ్ రూ.5,650కు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జిడిసిఎంఎస్-చిలకలూరిపేట ద్వారా కొంటారని తెలిపారు. కందులనూ క్వింటాళ్ రూ.7,550కు కొంటారని తెలిపారు.

రెండో పరీక్షకు 17 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పదో తరగతి పరీక్షల్లో భాగంగా బుధవారం రెండవ పరీక్ష అయిన హిందీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. సత్తెనపల్లి పట్టణంలోని ఆరు పరీక్ష కేంద్రాలైన జెడ్పీ గర్ల్సహైస్కూల్, ప్రగతి టాలెంట్ హైస్కూల్, హెూలీ ఫ్యామిలీ హైస్కూల్, జెడ్‌పిహెచ్ స్కూల్ సుగాలి కాలనీ, శ్రీ రాఘవేంద్ర బాలకుటీర్ హైస్కూల్, స్ఫూర్తి హై స్కూల్, సత్తెనపల్లి రూరల్ మండలంలోని ఏపి ఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ రామకృష్ణాపురం, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జెడ్పీ హైస్కూల్ ఫణిదం, జెడ్పీ హైస్కూల్ కొమరెపూడి, జెడ్పీ హైస్కూల్ నందిగామ, జెడ్పీ హైస్కూల్ భృగబండ మొత్తం 12 పరీక్ష కేంద్రాల్లో 2163 మంది విద్యార్థులకు గాను 2146 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 17 మంది గైరాజరయ్యారు. ప్రైవేటుగా మరో ముగ్గురు విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు పరీక్షలు రాశారని డిప్యూటీ డిఇఓ వి.ఏసుబాబు తెలిపారు. మాల్‌ప్రాక్టీసింగ్‌కు వీలులేకుండా అధికారులు తనిఖీలు చేపట్టగా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.

11 గంటల్లోపే ఉపాధి హామీ పనులు

నకరికల్లులోని పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

- పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశం
- పని ప్రదేశాలతోపాటు పదో తరగతి పరీక్షలు, రీసర్వే పనుల తనిఖీ
- మూడు గ్రామాల్లో పర్యటన

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని పలు గ్రామాల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు బుధవారం పర్యటించారు. కండ్లకుంటలో రీ సర్వే పనులను, చల్లగుండ్లలో ఉపాధి హామీ పనులను, నకరికల్లులో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. కండ్లకుంటలోని భూముల రీ సర్వేను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే వల్ల సమస్యలేమైనా ఉన్నాయా? సక్రమంగా కొలతలు వస్తున్నాయా? అని స్థానిక రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సమస్యలుంటే సంబంధిత అధికారులను కలిసి పరిష్కరించ కోవాలని సూచించారు. అనంతరం చల్లగుండ్లలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పని చేస్తున్న వారికి ఇస్తున్న కూలి, అది సరిపోతుందీ? లేనిదీ కూలీలను అడిగారు. ఎండ తీవ్రత దష్ట్యా రక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని, ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపే పనులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ శ్రమ కార్డులు కార్మికులకు ఉన్నదీ లేనిదీ వివరాలు అడిగారు. అనంతరం నకరికల్లు జెడ్‌పి పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమాలలో ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి, సత్తెనపల్లి ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డు అధికారి మధుకీర్తి, డీఈవో చంద్రకళ, తహశీల్దార్ పుల్లారావు, సచివాలయ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

చల్లగుండ్లలో ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఇచ్చేది అంతే.. ఇష్టమైతే రండి.. కష్టమైతే మానుకోండి..

పారిశుధ్య కార్మికులకు వేతనంపై మున్సిపల్ కమిషనర్ వ్యాఖ్యలకు సిఐటియు ఖండన - సమస్యను పరిష్కరించకుంటే మెరుపు సమ్మెకు దిగుతామని ప్రకటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మున్సిపల్ పారిశుధ్య కార్మికులుగా ఆరేళ్ల నుండి విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు సక్రమంగా చెల్లించాలని అడిగినందుకు 'మీకు వచ్చేది ఇచ్చేది అంతే.. ఇష్టమైతే రండి కష్టమైతే మానుకోండి..' అని మున్సిపల్ కమిషనర్ చెప్పడం దుర్మార్గమని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సిలార్ మసూద్, అమరారపు సాల్మన్ అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రాణాలను లెక్కచేయకుండా కార్మికులు పని చేశారని, మున్సిపల్ అధికారులు చెప్పిన అన్ని విధలూ నిర్వహించారని చెప్పారు. అయినా వారిపై వివక్ష చూపడం తగదన్నారు. 30 మంది కార్మికులకు ఆప్కాస్‌లో గత 5 ఏళ్లుగా తమ పేర్లు నమోదైనా బదిలీ కార్మికులంటూ నెల మొత్తం పని చేసినా 15 రోజుల లోపుకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. దీంతో విసుగు చెందిన కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గత సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, అయినా మిగతా కార్మికులతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ కట్ అవుతున్నాయని వారితో పాటు వేతనాలు ఇవ్వాలని అడిగితే మున్సిపల్ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. పట్టణ పరిధి పెరిగినా 20 ఏళ్ల నుండి కార్మికులను పెంచకుండా పెంచిన కార్మికులకు అరకొర వేతనాలు ఇస్తూ పని భారం పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ ప్రత్యేక అధికారులను, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌లకు విన్నవించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రూ.21 వేల వేతనం ఇవ్వాలన్నారు. లేకుంటే యూనియన్ ఆధ్వర్యంలో మెరుపు సమ్మె చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జీవరత్నం, వీరకుమార్, నరసింహారావు, కృపారావు, సమాధానం, ఇంద్రయ్య, జె.శ్రీను, దేవదానం, వీరయ్య, రాజు, ఖాదర్ బాషా, సాంబయ్య, జగన్నాథం, సాల్మన్, నాగరాణి, మల్లేశ్వరి, వీరమ్మ, లత, నాగమణి, సెల్మి పాల్గొన్నారు.

తాగునీటి పంపిణీని ప్రారంభిస్తున్న తహశీల్ధార్ కిరణ్‌కుమార్

మొబైల్ వాహనం ద్వారా ఉచితంగా మినరల్ కూలింగ్ వాటర్ పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనం ద్వారా ఉచిత మినరల్ కూలింగ్ వాటర్ పంపిణీని తహశీల్ధార్ బి.కిరణ్ కుమార్ బుధవారం ప్రారంభించి మాట్లాడారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. ఈ ఏడాది సంవత్సరం ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయని, వివిధ పనుల మీద మాచర్ల పట్టణంలో సంచరించే ప్రజలకు తన మొబైల్ వాహనం చల్లటి నీటిని అందించాలనే సంకల్పం ప్రశసనీయమన్నారు. రిటైర్డ్ డిప్యూటీ డిఇఒ రామకృష్ణారావు మాట్లాడుతూ మెట్టు గోవిందరెడ్డి ప్రతిరోజూ మూడుపూటలా రైల్వే స్టేషన్, బస్టాండ్, దేవాలయాలు, చర్చిలు, మసీదు దగ్గర ఉన్నటువంటి యాచకులకు, వృద్ధులకు, అనాధకులకు అన్నదానం చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సమితి సభ్యులు షేక్ చిన లాల్ సాహెబ్, అందుగుల చంద్రయ్య, మాచర్ల సొసైటీ బ్యాంక్ మాజీ అధ్యక్షులు గాదెశ్రీనివాసరెడ్డి, అప్పారావు, సర్పంచి ముక్కా గురవయ్య, మాచర్ల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

నరసరావుపేటలో పి4 సర్వే పూర్తి

రేపటి నుండి వార్డు సమావేశాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

స్వర్ణాంధ్ర విజన్ - 2047లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అమలు చేయనున్న పి4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్టిసిపేషన్) సర్వే కోసం ఈ నెల 8వ తేదీ నుండి 18వ తేదీ వరకు చేపట్టామని, సర్వే పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు బుధవారం తెలిపారు. ద్వారా 20 శాతం పేద కుటుంబాల వారిని గుర్తించి, వారి స్థితిగతులు, ఆర్థిక ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పి4 సర్వేను చెప్పాట్టామన్నారు. వారికి ఎలాంటి అవసరాలు ఉన్నాయో గుర్తించి వారికి చేయూత నిస్తామని తెలిపారు. ఈనెల 21- 24 తేదీల్లో నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో వార్డు సభలను నిర్వహిస్తామని,, ఈ సమావేశాల్లో వార్డు ఇన్‌ఛార్జులు, ప్రజలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

పన్ను వసూళ్లపై అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తున్న నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు

100 శాతం పన్ను వసూలు చేయాలి

పురపాలక సంఘ పరిధిలో బకాయిలున్న ప్రతి యొక్క అసెస్మెంట్ యజమాని పన్ను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు, సిబ్బందిని నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు ఆదేశించారు. బుధవారం రైల్వే మొదటి గేటు వద్ద గల మున్సిపల్ అతిధి గృహంలో వార్డు సచివాలయ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో సమీక్షించారు. ఈనెల 31వ తేదీ నాటికి పురపాలక సంఘ పరిధిలో ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్ను, నీటి చార్జీలు బకాయిలు 100 శాతం వసూలు చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఇంజినీర్ బి.కనకరావు, రెవెన్యూ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఎస్ బెయిలీబాబు, సయ్యద్ జహంగీర్ పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు వచ్చిన సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాలుగు రోజుల క్రితం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించగా మాచర్ల పట్టణంలోని 13వ వార్డు నందు ప్రజలు తాగు నీటికి ఇబ్బందిపై అర్జీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే ఆదేశించగా మున్సిపల్ సిబ్బంది ఆ ప్రాంతంలో నీటి మోటర్‌ను మరమ్మతు చేయించి తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు.

అమ్మఒడి సొమ్ము రాక అప్పుచేసి ఫీజు కట్టాం

సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బృందం ఎదుట ప్రజల ఆవేదన

ప్రజాశక్తి - ఫిరంగిపురం

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అమ్మఒడి ఆపివేయడం వల్ల ప్రైవేటు స్కూల్లో చదువుతున్న తమ బిడ్డలకు రూ.30 వేల ఫీజు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని లేకపోతే ఇవ్వమని యాజమాన్యం తేల్చి చెప్పారని, దీనితో గత్యంతరం లేక అప్పులు చేసి ఫీజులు కట్టామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలోని గరుడాచలపాలెం ఎస్సీ కాలనీలో ప్రజా చైతన్య యాత్ర సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు ఎస్కె మస్తాన్‌వలి, మార్పుల వెంగళరెడ్డి తదితరులకు ప్రజలు పలు సమస్యలు తెలిపారు. తక్కెళ్ళపాడు నుండి గరుడాచలం వచ్చే రోడ్డు అధ్వానంగా ఉండటంతో యాక్సిడెంట్లు అవుతున్నాయని, రోడ్లు వేయాలని తెలిపారు. ఎస్సీ కాలనీకి స్మశాన భూమి ఉందని అయితే అది పల్లపు ప్రాంతం అవడం వల్ల మురుగునీరు రావడం, కొద్దిపాటి వర్షానికి స్మశానంలో మోకాళ్ళ లోతు నీళ్లు ఉండటం సంవత్సరానికి 8 నెలల పాటు నీళ్ళు ఉంటున్నాయని ఎవరైనా చనిపోతే స్మశానానికి తీసుకు వెళ్లాలంటే దారుణమైన పరిస్థితి దాపురించిందని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్మశాన భూమికి మెరక వేయలేదని , చుట్టూ ప్రహరీ గోడ కట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికురాలిని కొరబండి లక్ష్మిని రాజకీయ కక్షా సాధింపుతోటి తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈమని అప్పారావు మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం కోసం ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని ఈ సమస్యలపై రాబోయే కాలంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేదానికోసం ఆందోళన పోరాటం నిర్వహించనునట్లు దీనిలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాశక్తి - పొన్నూరు : టిడ్కో ఇళ్లలో 2,368 కుటుంబాలు నివాసానికి అవకాశం ఉందని, సరైన సౌకర్యాలు లేక అందరూ నివాసం ఉండటం లేదని సిపిఎం నాయకుల ప్రజాచైతన్య యాత్ర బృందానికి స్థానికులు తెలిపారు. పక్కనే జగనన్న కాలనీలో 4,000 మందికి ప్లాట్లు ఇచ్చారు. కానీ కనీస సౌకర్యాలైన మంచినీళ్ల రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. టిడ్కో , జగనన్న కాలనీ పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. మనుషులు చనిపోతే స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్నారు. పై సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ, నాయకులు నిమ్మకూరి రమేష్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేపడతా మన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మండలంలోని మందపాడులో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర లో సిపిఎం జిల్లా నాయకులు అజయ్ కుమార్ పాల్గొన్నారు. మందపాడు గ్రామంలో ఉన్న దేవాలయ భూములు 90 ఎకరాలు విస్తీర్ణం సాగు చేసే చిన్న, సన్న కారు కౌలు రైతులు రైతులు 80 కుటుంబాల వరకు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వారు కౌలుకు పొలాలు సాగు చేస్తున్నప్పటికీ వారిని గుర్తించి ఇప్పటివరకు కౌలు రైతు గుర్తింపు కార్డులు గానీ, పంట రుణాలు గాని ప్రభుత్వం నుంచి సహాయం అందలేదు అని పలువురు రైతులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా తీసుకొచ్చే కౌలు చట్టాలకు లోబడి దేవాదాయ, ధర్మాదాయ భూములు సాగు చేసే రైతులకు పంటల రుణాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. వారిలో సన్న కారు రైతులను గుర్తించి స్మాల్ ఫార్మర్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పలు రకాల డిమాండ్లతో కూడు కున్న వినతి పత్రాన్ని గ్రామ సచివాలయ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావుకు అందజేశారు. కార్యక్రమంలో కౌలుదారు సంఘ నాయకులు బొట్ల రామకృష్ణ, సాంబయ్య, కొరివి కృష్ణ, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.

తక్కెళ్లపాడులో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

మందపాడు సచివాలయలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం నాగలక్ష్మి

మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి - కొల్లిపర

పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో మాల్ ప్రాక్టీస్‌కు తావు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం కొల్లిపర అద్దనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పరీక్షా కేంద్రంలో 224 మంది విద్యార్థులుకు గాను 224 మంది నూరు శాతం హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి ఝాన్సీ లతా ఆమెకు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి వేసవి కాలం అవడంతో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట తెనాలి సబ్ కలెక్టర్ సంజనాసింహ, తాసిల్దార్ సిద్ధార్థ, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్ఐ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండలపరిషత్‌లలో ఖాళీలకు 27న ఎన్నికలు

ప్రజాశక్తి-గుంటూరు : మండల ప్రజాపరిషత్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, కోఆప్షన్ సభ్యుల ఖాళీ స్థానాలకు మార్చి 27న ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 9 ఖాళీలు ఉన్నాయి. ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 27వ తేదీ ఒకే రోజు ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశాలు జరిపి, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ అని ప్రక్రియలు పూర్తి చేసి కొత్తవారిని ఎన్నుకుంటున్నారు. గుంటూరు జిల్లాలో దుగ్గిరాల ఎంపిపి, గుంటూరు రూరల్ వైస్ ప్రసిడెంట్, తెనాలి కోఆప్షన్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా పల్నాడు జిల్లాలో అచ్చంపేట ఎంపిపి, కారంపూడి, నర్సరావుపేట వైస్ ప్రెసిడెంట్, ముప్పాళ్ల కోఆప్టడ్ స్థానాలు ఖాళీలుగా ఉన్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బాపట్లలో పిట్టలవానిపాలెం ఎంపిపి, భట్టిప్రోలు కోఆప్షన్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

భాష్యం పూర్వ విద్యార్థికి గేట్‌లో 25వ ర్యాంకు

ప్రజాశక్తి-గుంటూరు

గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) - 2025 ఫలితాల్లో భాష్యం పూర్వ విద్యార్థి ఘంటా హేమంత్ జాతీయస్థాయిలో ఆలిండియా 25వ ర్యాంకును కైవసం చేసుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకష్ణ తెలియజేశారు. లక్షలాదిమంది ఇంజినీరింగ్ విద్యార్థులు పోటీ పడగా డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో భాష్యం పూర్వ విద్యార్థి జాతీయస్థాయిలో ఆలిండియా 25వ ర్యాంకు సాధించటం ఎంతో గర్వకారణమన్నారు. ఘంటా హేమంత్ స్కూల్ స్థాయి నుండి భాష్యం విద్యా సంస్థల్లో చదువుకొని భాష్యం ఐఐటీ జేఈఈ అకాడమీ ద్వారా 2021లో ఐఐటి మద్రాస్‌లో సీటు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఘనవిజయాలను హేమంత్ సాధించాలని రామకష్ణ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హేమంత్‌కు వారి తల్లిదండ్రులకు భాష్యం రామకష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ అభినందనలు తెలిపారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రెంటపల్లి రాజేష్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రెంటపల్లి రాజేష్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్ల పాటు రెంటపల్లి రాజేష్ విధులు నిర్వహించనున్నారు. తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామానికి చెందిన ఈయన 10 సంవత్సరాలుగా మంగళగిరి కోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. దీనితో రెంటపల్లి రాజేష్ మంగళగిరి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించడంతో ఆయనకు పలువురు న్యాయవాదులు, కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మంత్రి నారా లోకేష్‌కు రెంటపల్లి రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాచైతన్య యాత్రలకు సమస్యల వెల్లువ

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి

ప్రజాశక్తి - తాడేపల్లి

మాట్లాడుతున్న వై నేతాజి

స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు చేపట్టిందని, గుంటూరు జిల్లాలో సిపిఎం ప్రజాచైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ పిలుపిచ్చారు. సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ సమావేశం ఉండవల్లి సిపిఎం కార్యాలయంలో బుధవారం సాయంత్రం కుంభ ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతు సిపిఎం బృంద సభ్యులకు ప్రజలు పలు సమస్యలు తెలుపుతున్నారని చెప్పారు. ప్రజలు నివాస ప్రాంతాల్లో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రధానంగా రోడ్లు ,డ్రైనేజీ సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కూటమిప్రభుత్వం చిత్త శుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు జరపాలని నేతాజీ డిమాండ్ చేశారు. హామీల అమలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ం రవి మాట్లాడు తూరాజధాని గ్రామాలలో మార్చి 31 వరకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లుగా తెలిపారు, రాజధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. రాజధానిలో అసెంబ్లీ, హైకోర్టు, గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తూ అరకొరా జీతాలు ఇస్తున్నారని అన్నారు. వీరికి రూ.21 వేల జీతం ఇవ్వాలని రవి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజు, జె నవీన్ ప్రకాష్, టీ బక్కిరెడ్డి, పేరం బాబురావు పార్వతి, జి, షేక్ ఖాదర్ బాబా ఎం రాజ ముని సిహెచ్ కృష్ణారావు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శికి వినతి పత్రం ఇస్తున్న కౌలు రైతులు

కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నవ నాగమల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంఘం చిలువూరు కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సచివాలయ కార్యదర్శి ఎం శరత్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. 80 శాతం కౌలు రైతులు ఉన్న వారికి ఎటువంటి గుర్తింపు లేక ప్రభుత్వ పథకాలు అందటం లేదన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు కూడా వర్తింపచేయాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో గొట్టిముక్కల బాలచంద్రుడు కోటా ప్రభాకర్ రావు దేవినేని బుజ్జి కంచర్ల సుబ్బారావు ఎల్లా చిన్న నరసింహారావు కంచర్ల చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు. దేవాదాయ భూములు సాగు చేసే కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలి.

రేపటి నుండి మంగళగిరిలో సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలో ఈనెల 21, 22, 23 తేదీలలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లుగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. బుధవారం రాత్రి మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడారు. ప్రజా చైతన్య యాత్రలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కారానికై ఈనెల 25న మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసేందుకు పూనుకుందని విమర్శించారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను అదుపు చేయలేని పరిస్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఇటీవల జరిగిన జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ బిజెపి ఎజెండాను ముందుకు తీసుకుపోవడానికి పనిచేస్తున్నట్లుగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో మతోన్మాద ఎజెండాను అమలు చేసే విధంగా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు లోకేష్ పాదయాత్రలో 22,000 మంది నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. అభ్యంతరం లేని వారికి 5000 మందికి పట్టాలిస్తామని చెప్పడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకొని నివాసముంటున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 23వ తేదీన జరిగే భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, పి బాలకష్ణ, పట్టణ కార్యదర్శులకు సభ్యులు వై కమలాకర్, ఎం బాలాజీ, పట్టణ నాయకులు టి శ్రీరాములు, ఎం నాగేశ్వరావు, కే శ్రీనివాసరావు, జేబ్రాహ్మణి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశం రామారావు

పరిశుద్ధ పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - మాచర్ల :

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. మాచర్ల పట్టణంలోని 18వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను బుధవారం కమిషనర్ డి. వేణుబాబుతో కలిసి ఆయన పర్యవేక్షించారు. పారిశుద్ధ్య కార్మికులకు సలహాలు సూచనలు ఇస్తూ దగ్గరుండి పనులను చేయించారు. అనంతరం కొత్తపల్లి జంక్షన్లో ఉన్న ఇందిరమ్మ కాలనీని పరిశీలించారు. రహదారులు, మంచినీటి సమస్య, ఇండ్ల మధ్యన పిచ్చి చెట్లు పెరిగి అడవి ప్రాంతంలా ఉందని తమ సమస్యలను పరిష్కరించాలంటూ అక్కడి ప్రజలు ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజా, చందుగౌడ్ పాల్గొన్నారు.

పగలు వెలుగుతున్న వీధిలైటు

పగలే వెన్నెలాయే...

ప్రజాశక్తి నాదెండ్ల

మండలంలోని చందవరం గ్రామంలో పట్టపగలు వీధి లైట్లు వెలుగుతుంటాయి. రాత్రి అయితే ఆరిపోతాయి ఇదేమి చిత్రం అని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో వీధిలైట్లన్నీ పట్టపొగలు వెలుగులు ఇస్తూ రాత్రికి ఆరిపోతున్నా యని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళ లైట్లు లేక చీకట్లో నడవాలంటే విషపురుగులు తిరుగుతుంటా యని భయపడుతున్నారు. కరెంట్ బిల్లు ఒకరోజు కట్టకపోతేనే గందర గోళం చేసి కరెంట్ లైన్‌కట్ చేసేదాకా నిద్రపోని అధికారులు పట్టపగలు వీధిలైట్లు వెలుగుతుంటే కనిపించటం లేదా అని ప్రశ్నిస్తున్నారు. దీనిపై అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామంలో వీధిలైట్లు పట్టపగలు ఆపి రాత్రి సమయాల్లో వెలిగేటట్టు చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసరావు

రసాయనిక పరీక్షలకు మద్యం సీసాల సేకరణ

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రొంపిచర్ల మండల కేంద్రం రొంపిచర్ల గ్రామంలో నీలకంఠేశ్వర వైన్స్, త్రికోటేశ్వర వైన్స్ మద్యం దుకాణాలలోని రికార్డులను ఎక్సైజ్ ఎస్ఐ కె.శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. రసాయనిక పరీక్షల నిమిత్తం దుకాణాల నుండి ఒక్కొక్క మద్యం సీసాను సేకరించినట్లు ఎక్సైజ్ సీఐ డి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటించి మద్యం అమ్మకాలు జరపాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమన్నారు. సారా అమ్మకాలపై ఏవైనా సమాచారం ఉంటే తెలియ జేయాలనీ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.

దడపుట్టిస్తున్న వీధి కుక్కలు

కుక్క కాటుతో బెంబేలు

నెలలో కుక్కకాటు బాధితులు 200మంది

కాలిపై కుక్కకాటు

వీధుల్లో సంచరిస్తున్న కుక్కలు

వాహనదారులకు అడ్డుగా ఉన్న కుక్కలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల:

పట్టణ, మండల పరిధిలోని గ్రామాలలో వీధి కుక్కలు సైర్య విహారం చేస్తున్నాయి. రోడ్లపై పదుల సంఖ్యలో ఉంటూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. పిడుగురాళ్ళ పట్టణ, మండల పరిధిలో రోజుకి 3 నుండి 4వరకు కుక్క కాటు కేసులు నమోదవుతున్నాయి. నెల రోజుల వ్యవధిలో 200పైగా కుక్క కాటు కేసులు నమోదవుతున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఎక్కువగా చిన్నారులు, వృద్ధులపై కుక్కలు దాడులు చేస్తున్నాయని ప్రజలు ఆందో ళన చెందుతున్నారు. ఇల్లు వదిలి బయటకు వెళ్ళాలంటే భయపడుతున్నారు. అధికారులు పట్టించు కోకపోవడంతో కుక్కల సంఖ్య నానాటికి పెరిగిపోతూనే ఉంది. ఒక్కో విధిలో సుమారుగా 20కి పైగా కుక్కలు ఉంటున్నాయి. రోడ్డుపై వెళుతున్న వారిపై, ద్విచక్ర వానదారులపైనా కుక్కల దాడులు పెరిగిపోయాయి. ప్రతి సంవత్సరం కుక్క లు, కోతులను నివారించేందుకు ప్రభుత్వం కొంత నిధులు కేటాయించి చర్యలు తీసుకుంటారు. ఇటీవల ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కుక్కల నివారణకు ప్రభుత్వం గతంలో ప్రవైట్ ఏజెన్సీలకు కొంత మెత్తంలో చెల్లించే వారు కుక్కలను పట్టుకుని పట్టణానికి దూరంగా వేరే ప్రాంతాలకు లేదా అటవీ ప్రాంతాలకు తీసుకెళ్ళి వదిలేసే వారు. కాని కొన్ని ఏజెన్సీలు మాత్రం కుక్కలను పట్టుకెళ్ళి పట్టణానికి సమీపంలో వదిలివేయడంతో ఆ కుక్కలు తిరిగి పట్టణంలోకి రావడం వల్ల కుక్కలు పెరిగి పోయా యని పట్టణ ప్రజలు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కుక్కల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

700 కుక్కలకు ఏబిసి ఆపరేషన్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయి

పట్టణంలో 700 కుక్కలను మెదటి విడతగా గుర్తించాం. కుక్కల పెరుగుదల నివారణకు ప్రభుత్వం సత్తెనపల్లిలో బ్లూక్రాస్ సంస్థ ఆధ్వర్యంలో కుక్కలకు కుటంబ నియంత్రణ ఆపరేషన్ చేయిస్తాం. ప్రస్తుతం తొమ్మిది కుక్కలను సంస్థ నిర్వాహకులు తీసుకెళ్ళారు. ఆపరేషన్ అనంతరం వాటిని రెండు వారాల పాటు అక్కడే ఉంచి రెబిస్ వ్యాక్సిన్ వేసి అనంతరం పిడుగురాళ్ళ పట్టణంలో ఏ ప్రాంతంలో పట్టుకున్నారో అక్కడనే కుక్కలను విడిచి పెడ తారు. గతంలో కుక్కలను పట్టుకుని కేవలం రెబిస్ వ్యాక్సిన్ మాత్రమే వేసేవారు. ఇప్పుడు ఏబిసి ఆపరేషన్ నిర్వహిం చడం వల్ల కుక్కల పెరుగుదల సమస్య తగ్గిపోతుంది.

- పర్వతినేని శ్రీధర్ మున్సిపల్ కమిషనర్

మున్సిపల్ కమిషనర్ ఆనంద్ కుమార్‌కు సన్మానం

కమిషనర్‌ను సన్మానిస్తున్న చర్చి సభ్యులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి కమిషనర్ ఎన్.ఆనంద్ కుమార్ బాగ్స్ మెమోరియల్ సెంటినరి బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో బుధవారం సన్మానం జరిగింది. ఈ మేరకు చర్చి కార్యవర్గ సభ్యులు బుధవారం పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్‌ను కలిశారు. సందర్భంగా వారు సంఘ ఆరాధనలో పాల్గొనాలని కార్యవర్గం ఆహ్వానించారు. అనంతరం శాలువా, పుష్పగుచ్చాలతో కమిషనర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవ.జె. ఇశ్రాయేలు, సంఘ అధ్యక్షుడు గుజ్జర్లపూడి స్కైలాబ్, ఉపాధ్యక్షుడు గుజ్జర్లపూడి చంద్రకాంత్, కార్యదర్శి కె.ఎం.ఆనిరాజ్, సంయుక్త కార్యదర్శి బంకా కిషోర్ బాబు, కోశాధికారి గుజ్జర్లపూడి రవిరాజు, కమిటీ సభ్యులు గంగవరపు పెద్దప్రసాద్, రాచపూడి జయపాల్, గర్నెపూడి ఫ్రాన్సిస్, దంతం కుమార్ పాల్గొన్నారు.

శాప్ ఛైర్మన్ రవినాయుడుని కలిసిన డాక్టర్ కోడెల శివరామకృష్ణ

రవినాయుడుకి వినతిపత్రం అందజేస్తున్న శివరామకృష్ణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాథమిక సంస్థ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడుని బుధవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ కలిశారు. నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో ఆగి పోయిన అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. స్టేడియంలోని స్విమ్మింగ్ ఫూల్, సింథటిక్ టెన్నిస్ కోర్ట్, వాకింగ్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, స్పోర్ట్స్ హాస్టల్ ను, స్టేడియం స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా వివరించారు. దివంగత డాక్టర్ కోడెల ఆలోచనలకి అనుగుణంగా గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులకు సదుపాయాలు కల్పించాలని డాక్టర్ శివరామకృష్ణ కోరారు.

డిజిటల్ భారీకేట్స్ ద్వారా నేరస్తులను పసికట్టవచ్చు : డిఎస్‌పి

ప్రజాశక్తి - సత్తెనపల్లి

డిజిటల్ బారికేట్స్ ద్వారా నేరస్తులను ఇట్టే పసికట్టవచ్చునని సత్తెనపల్లి డిఎస్పి హనుమంతరావు అన్నారు. ఈ మేరకు బుధవారం సత్తెనపల్లి పట్టణంలో పలనాడు ఎస్పీ కంచికచర్ల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆయన డిజిటల్ బారికేట్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ రోడ్లపైన ట్రాఫిక్ నియంత్రణకు డిజిటల్ భారీకేట్స్‌ను ఉ పయోగిస్తే నేరస్తుల కదలికలను బారికేట్స్‌లో అమర్చిన సీసీ కెమెరాలు పసికట్టి రికార్డ్ చేస్తాయని అన్నారు. డిజిటల్ బారికేట్స్‌లో అమర్చిన సోలార్ సిస్టం 38 గంటలు చార్జింగ్ అవుతుందని 40నుండి 50 గంటల వరకు కెమెరా బ్యాకప్ ఉంటుందని అన్నారు. కెమెరా 20 మీటర్ల వరకు కవరేజ్ ఉంటుందని తెలిపారు. ఈ బారికేట్స్‌లో స్పీకర్ కూడా ఉంటుందని దాని ద్వారా డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్స్ గమనించలేకపోయిన జిల్లా ఎస్పీ ఇతర పోలీస్ ఉన్నతాధికారులు సీసీ కెమెరాలు పసి కడుతున్న దశ్యాలను ఎక్కడి నుండైనా తమ సెల్‌ఫోన్లో చూసి సమాచారం అందించవచ్చునని ఆయన తెలిపారు. నేడు యువత డ్రగ్స్‌కి బానిసలు అవుతున్నారని డ్రగ్స్ సప్లై చేసేవారు, రోడ్డు ప్రమాదాలు, యూవిటీజింగ్‌కి పాల్పడుతున్న వారి కదలికలను పసి కట్టడానికి ఈ డిజిటల్ బారికేట్స్ ఉపయోగపడు తున్నాయని అన్నారు. సత్తెనపల్లి డివిజన్లలో 15 డిజిటల్ బాల్కేట్స్‌లను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సత్తెనపల్లి సిఐ బ్రహ్మయ్య,ఎస్సై సంధ్యారాణి సత్తెనపల్లి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ బారికేడ్స్‌ను ప్రారంభిస్తున్న డిఎస్‌పి

బీసీల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్

ప్రజాశక్తి బెల్లంకొండ:

రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతి కోసం చంద్రబాబు నాయడు అహర్నిశలు కృషి చేస్తూ బీసీల ఆత్మబంధువుగా మారారని నాయీబ్రాహ్మణ కార్పొ రేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంకొండ మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణ సంఘాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం బీసీలను నమ్మించి నిట్టనిలువునా ముంచిందని విమర్శించారు. ఆదరణ పథకాన్ని నిలిపివేసి చేతివృత్తిదారులను కోలుకోలేని దెబ్బ తీసిం దన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆదరణ-3 పథకాన్ని బడ్జెట్లో రూ.1000 కోట్లను కేటాయించడంతో పాటు, రాష్ట్ర బడ్జెట్లో బీసీల సంక్షేమం కోసం 47 వేల కోట్లు కేటాయించడం హర్షనీయమ న్నారు. నాయిబ్రహ్మణుల సెలున్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కేటాయించారన్నారు. దేవాలయాల పాలక మండలిలో సభ్యులుగా నాయి బ్రహ్మణులకు అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నామినేటెడ్ పదవుల భర్తీలో బీసీలకు అత్యున్నత గౌరవాన్ని కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో బెల్లంకొండ నాయీ బ్రాహ్మణులు పి.శ్రీనివాస రావు, కె.ఏడుకొండలు, రంగయ్య, జగ్గయ్య, చిరంజీ శ్రీని వాసరావు, రాము, పుల్లలచెరువు వెంకటేశ్వర్లు, గోపి, చంద్రశేఖర్, సాంబయ్య, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న కారుమంచి శివరావు

రోటరీ ఉచిత ఆరోగ్య కేంద్రానికి నగదు వితరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట కమ్యూనిటీ హాలులో గల రోటరీ ఉచిత ఆరోగ్య కేంద్రానికి రోటరీ మాజీ అధ్యక్షులు రొటేరియన్ కారుమంచి శివరావు రూ.12 వేలు మందుల కొనుగోలు నిమిత్తం విరాళంగా ఇచ్చారు. వారికి క్లబ్ సభ్యులు అందరి తరపున క్లబ్ అధ్యక్షులు ఆళ్ల వేమన రెడ్డి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కందుల రంగారావు, క్లబ్ కార్యదర్శి ఉప్పుటూరి ప్రసాదు, మాజీ అధ్యక్షులు తొట్టెంపూడి వెంకటేశ్వర రావు సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

కిట్లను అందజేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మీ

రోగి బంధువుతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఇన్ అండ్ అవుట్ పేషెంట్ల నమోదు వివరాల రిజిస్టర్లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. గర్భవతులకు సంబంధించి అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేసి వారికి అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు సంబంధించిన పేషెంట్ చార్ట్‌లను పరిశీలించి రోగులకు మంచి వైద్యం అందించాలని సూచించారు. అనంతరం సామాజిక కేంద్రంలో టీబీ జబ్బుతో చికిత్స పొందుతున్న రోగులకు యంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థ ద్వారా పౌష్టికాహార కిట్లను అందించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనిషి ఊపిరితిత్తులను దెబ్బతీసి మరణానికి గురి చేసే టీబీ జబ్బు ఒకప్పుడు ప్రాణాంతకంగా వుండేదన్నారు. నేడు ప్రభుత్వం ప్రభావవంతమైన మందులను ఉచితంగా అందించి రోగం నయమయ్యేందుకు అన్ని జాగ్రత్తలు చేపట్టిందన్నారు. రోగనిరోధక శక్తి తక్కువగావున్న వారికి ఎక్కువగా ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని, అందువల్ల వారికి ఇమ్యూనిటీ పెరిగేందుకు పౌష్టికాహారం అందిస్తున్నారని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఉచితంగా అందిస్తున్న మందులను ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా రోగి తీసుకుంటే జబ్బు పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. రోగులు క్రమం తప్పకుండా మందులను తీసుకుని మన జిల్లాను టీబీ ముక్త్ జిల్లాగా చేయడమే లక్ష్యమని చెప్పారు అనంతరం యంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థ అందించిన పౌష్టికాహార కిట్లను టీబీ రోగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్, డియర్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ, డిసిహెచ్ఎస్ మయానా మస్జిదాబి, యంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ మేఘన రెడ్డి, సర్పంచ్ పిల్లి రాధిక, కొల్లిపర తహశీల్దార్ సిద్ధార్థ, ఎంపిడిఓ విజయలక్ష్మీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

ప్రజాశక్తి- తాడేపల్లి : కుటుంబ కలహాలు నేపద్యంలో వారం క్రితం భార్య తరపు బంధువులు దాడి చేయడంతో గాయపడి విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. తాడేపల్లి ఎస్సై జె శ్రీనివాస్ రావు కథనం ప్రకారం తాడేపల్లి ఎన్టీఆర్ కట్టపై నివాసం ఉండేపి దుర్గా కిషోర్ (32) అదే ప్రాంతానికి చెందిన నాగేశ్వరికి 8 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు కలిగారు. కుటుంబంలో వచ్చిన చిన్నపాటి కలహాలను దృష్టిలో పెట్టుకొని వారం రోజుల క్రితం భార్య నాగేశ్వరి తో పాటు అత్త తిరుమల దేవి, బామ్మర్ది రమేష్, తాడేపల్లి ఎన్టీఆర్ కట్టపై నివాసం ఉంటున్న దుర్గా కిషోర్ దాడి చేశారు. కళ్ళలో కారం కొట్టి విపరీతంగా కొట్టారు. తీవ్రమైన గాయాలతో బాధితుడు విజయవాడలో ని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. తన మరణానికి కారణం తన భార్య, అత్త, బామ్మర్ది కారణమని మరణ వాంగ్మూలం ఇచ్చి చనిపోయాడు. అధికార పార్టీ నాయకులు రంగ ప్రవేశం చేసి కేసు నీరు గార్చడానికి ప్రయత్నిస్తున్నారని మృతుడి తరుపు బంధువులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన నిర్వహిం చారు. తాడేపల్లి సిఐ బి కళ్యాణ్ రాజు కేసు విచారిస్తున్నారు.

రెండవ వార్డ్ లో స్వచ్ఛభారత్

ప్రజాశక్తి -తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని బైపాస్ రోడ్డు లో రెండవ వార్డులో డీమార్ట్ పరిషత్ ప్రాంతాల్లో బుధవారం స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, త పార్టీ నాయకులు, కార్యకర్తలు, పరిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకాష్ నగర్ లో ఫ్రెండ్లీ పోలీస్

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్ లో బుధవారం సాయంత్రం ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం ఎస్ఐ జె శ్రీనివాస్ రావు నిర్వహించారు. సందర్భంగా ఆయన స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు సామరస్య పూర్వకంగా మెలగాలని కోరారు. అసాంఘిక కార్యకలాప లు ప్రజల దృష్టికి వస్తే తమకు తెలపాలని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోపిక ఉంచబడతాయని పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

నాపేరు బండ్ల భాగ్యమ్మ @ నల్లపాటి భాగ్యలక్ష్మి. ప్రముఖ దంత వైద్యురాలిని. నా నుంచి సమాచారం పొంది జనులెల్లరకు తెలియ జేయునది. నా ఏకైక కుమార్తె నల్లపాటి. విమల శ్రీమణి. నా కుమార్తె నా యిష్టం లేకుండా కులాంతర వివాహమాడి యున్నది. అతని పేరు షేక్ రిజ్వాన్. ఈ తేదీ నుంచి నాకు, నా కుమార్తెకు ఎటు వంటి ఆర్థిక, కుటుంబపరమైన, సంబంధాలు లేవు. నాకు సంబంధించినంత వరకు నేను తప్ప వేరు వారు ఎవ్వరికి సంబంధం లేదు. స్పష్టంగా తెలియచేయటమైనది.

ఇది నా పూర్తి సమ్మతి.....

ఎంటీఎంసీలో స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం

'స్వచ్ఛ-మంగళగిరి'లో పాల్గొన్న కమిషనర్ అలీంబాషా

ప్రజాశక్తి మంగళగిరి

స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమంలో భాగంగా బుధవారం మంగళగిరి పట్టణం 4వవార్డులోని ఆంజనేయ స్వామిగుడి, గవర్నమెంట్ స్కూలు, ఎస్టీ కాలనీ, ద్వారకా నగర్, జెండాచెట్టు సెంటర్ ఏరియాలో అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. స్వచ్ఛ మంగళగిరి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. వార్డులలో చెత్త తొలగించడంతో పాటు డ్రైనేజీలలో పూడిక తీశారు. రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. చెత్త సేకరణపై స్థానిక ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ కమిషనర్ యస్. అలీంబాషా మాట్లాడుతూ స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలో పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. నగర ప్రజలు చెత్తను మున్సిపల్ వాహనాల్లోనే వేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ కె శకుంతల, సెక్రటరీ యం దివ్యకుమారి, అసిస్టెంట్ ఇంజనీరు కుమారి, అసిస్టెంట్ ఇంజినీర్ అనూష, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సుస్మిత, శానిటరి ఇన్స్పెక్టర్ ఆర్ ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్ పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఆమోదానికి హర్షం

ప్రజాశక్తి ప్రత్తిపాడు:

ముప్పై సంవత్సరాల మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ. రాష్ట్ర యూనిట్‌గా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకి ఏంఆర్‌పిఎస్ నాయకులు రాష్ట్ర మాదిగల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం ప్రత్తిపాడు బస్టాండు సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర నాయకులు కారుమూరి బెర్నార్డ్ మాదిగ, ప్రత్తిపాటి దేవదానం మాదిగ, కారసాల జాకబ్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వానికి, ఎస్సీ ఎంఎల్ఏలకు, ఏక సభ్య కమిషన్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఆమోదించడంపై ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర నాయకులు అద్దెపల్లి నాగేశ్వరరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ తాడేపల్లి మండల అధ్యక్షులు వడ్డేశ్వరం తంబీబాబు మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వడ్డేశ్వరం గ్రామ ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడుగా పున్నయ్య మాదిగను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

పోటీ ప్రపంచంలో నైపుణ్యాలు ముఖ్యం : తహశీల్దార్

బహుమతులు అందజేస్తున్న తహశీల్దార్‌గోపాలకృష్ణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తెనాలి తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ అన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని కొత్తమాసు చంద్రకళ పిజి కళాశాలలో బుధవారం నిర్వహించిన గుప్తా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ దినోత్సవంలో ఆయనముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేటి పోటీప్రపంచంలో మెరుగైన ఉద్యోగాలు సాధించాలంటే వైవిధ్యభరిత మైన నైపుణ్యాలను అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తెనాలి నెహ్రూ నికేతన్ జూనియర్ కళాశాల డైరక్టర్ డి. మురళికాంత్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకుని తద్వారా తమ ఆశయాలను సాధించాలని సూచించారు గుప్తా కళాశాల ప్రిన్సిపల్ గోగినేని విజయ కృష్ణ మాట్లాడుతూ విద్యతోపాటు ఉద్యోగ ఉపాధి, క్రీడల్లో తర్ఫీదు నిస్తున్నామని తెలిపారు. ఇటీవల నాగార్జున యూనివర్సిటి పరిధిలో జరిగిన హ్యాండ్ బాల్ పురుషుల పోటీల్లో మొదటిస్థానం సాధించిన 11మంది విద్యార్ధులను తహశీల్దారు సత్కరించారు. వ్యాసరచన, క్విజ్, డిబేట్‌లలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలను బహూకరించారు. కార్యక్రమంలో కళాశాల మేనేజరు డి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎమ్ దశరథ రామరెడ్డి, కెవి రవికుమార్, ఎస్కె రవి, సునిత, కళావతి, నాగరాజ, ఎ బాల గోపాల్, పిజె కళాశాల ప్రిన్సిపాల్ నరేష్, బిఈడి. ప్రిన్సిపల్ ఆశయా, పార్మసి ప్రిన్సిపాల్ దుర్గారావు పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న కార్మికులు

106వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

కోర్టు తీర్పుల ప్రకారం తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 106వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కె.ఆదినారాయణ ప్రారంభించారు. దీక్షలో ఎం.శారద, డి.రమణ, వేములలక్ష్మి, నవ నీతం, ఎస్కె ఇమాంబి కూర్చున్నారు. నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్య పరిష్కారం పట్ల నిర్లక్ష్యం తగదని చెప్పారు. కార్యక్రమంలో బి సూర్యప్రకాశరావు, ఎస్.కె సుభాని, ఎం గురవయ్య, రమాదేవి, దుర్గ భవాని, లక్ష్మీ, శివమ్మ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాలను తహశీల్దార్ తనిఖీ

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలో పలు పదో తరగతి పరీక్ష కేంద్రాలను తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ బుధవారం పరిశీలించారు. బుధవారం బుర్రిపాలెం రోడ్డులోని భాష్యం హైస్కూల్, కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల, డి.ఇందిర మున్సిపల్ బాలికోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఆయా పాఠశాలలకు కేటాయించిన పరీక్ష సిబ్బంది ద్వారా ఏర్పాట్ల వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుని షేక్ మౌలాబి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న గౌరీశంకర్

వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి చేబ్రోలు

ఆర్‌వి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉదయం 10 గంటలకు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆర్‌వి. కృష్ణయ్య తెలిపారు. సదస్సులో రెడ్‌క్రాస్ నిజాంపట్నం సెక్రటరీ కె.గౌరీ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జీవితంలో ఏదైనా కావాలనుకుంటే ఎలా సాధించాలో విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పొన్నూరు శాఖ వైస్ చైర్మన్ శ్రీనివాసకిరణ్, కమిటీసభ్యులు గణేష్, ప్రెసిడెంట్ ఆర్. వంశీకృష్ణ పాల్గొన్నారు. గౌరీ శంకర్‌ని శాలువాతో సత్కరించారు.

బాధితురాలికి నిత్యావసరాలు అందిస్తున్న తహశీల్దార్

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి తెనాలి

రూరల్ పరిధిలోని జగ్గడిగుంటపాలెంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితురాలికి బుధవారం నిత్యావసరాలను అందించారు. దాత మొవ్వ సత్యనారాయణ అందించిన రూ.5వేల నగదును, రెడ్ క్రాస్ తెనాలి శాఖ అందించిన వంట పాత్రలను, రెవెన్యూ శాఖ నుంచి బియ్యం, నిత్యావసరాలను బాధితురాలు గండికోట ఆదిలక్ష్మికి తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు దాతలు, రెడ్ క్రాస్ సంస్థ స్పంది స్తున్న తీరు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మొవ్వ సత్యనారాయణ, రెడ్ క్రాస్ బృందం పాల్గొన్నారు.

టీచర్ల బదిలీల చట్టంపై యుటిఎఫ్ హర్షం

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల బదిలీల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ఉభయ సభల్లో ఆమోదించటం హర్షణీయం అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. టీచర్ల బదిలీలు జరిగిన ప్రతిసారి నెలల తరబడి బదిలీల ప్రక్రియ కొనసాగి పాఠశాలలో బోధనకు తీవ్ర అంతరాయం ఏర్పడే పరిస్థితి, ఇకపై ఉండదని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు వారివారి సమస్యలను బట్టి సంఘాలను, ప్రభుత్వాలను ఒత్తిడి చేసే పరిస్థితి ఉండదని అన్నారు. కోర్టులకు వెళ్లే పరిస్థితి కూడా ఉండదని వేసవిలోనే బదిలీలు జరిగే అవకాశం ఉంటుందని తెలియజేశారు. విద్యా సంవత్సరంలో మధ్యలో బదిలీల గందరగోళం ఉండదని అన్నారు. ఏవైనా చట్టంలో అసంబద్ధ నిబంధనలు ఉంటే ప్రభుత్వంతో చర్చించి వాటికి సవరణలు ప్రతిపాదిస్తామన్నారు. భవిష్యత్‌లో సిఫార్సు బదిలీలకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు జరిపి, చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.

విజ్ఞాన్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

గోవర్ధనరావును అభినందిస్తున్న వీసీ తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టెక్స్‌టైల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధనరావు చిలుకోటికి టెక్స్‌టైల్ టెక్నాలజీ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వీసీ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'క్యారక్టరైజేషన్ ఆఫ్ టైఫా అంగస్టీఫోలియా ఏ లీఫీ ఫైబర్స్ ఎక్స్‌ట్రాక్టెడ్ బై కెమికల్ ప్రాసెస్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. గోవర్ధనరావుక వర్సిటీలోని కెమికల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రమేష్‌నాయుడు గైడ్‌గా వ్యవహరించారన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన గోవర్ధనరావును వీసీ, ఆయా విభాగాల డీన్‌లు, అధిపతులు అభినందించారు.

విజేతకు ట్రోఫీని అందచేస్తున్న ఆర్‌విఆర్ ప్రిన్సిపాల్, తదితరులు

సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో ధనలక్ష్మి కాలేజి విజయం

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో రెండ్రోజులపాటు నిర్వహించిన ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ అంతర్ కళాశాలల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో ధనలక్ష్మి కాలేజీ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు మొదటి స్థానంలో నిలిచి విన్నర్ ట్రోఫీని కైవసం చేసుకుంది.ఎమ్.ఎల్.అండ్ ఎస్ డిగ్రీ కాలేజీ జట్టు రెండొవ స్థానంలో నిలిచి రన్నర్ ట్రోఫీ అందుకుంది. తతీయ స్థానంలో ఏఎన్‌యు కాలేజీ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు, నాల్గొవ స్థానంలో ఆర్.వి.ఆర్ అండ్ జెసి ట్రోఫీలను అందుకున్నాయి. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, యూనివర్సిటీ అధికారులు, ఏఎన్‌యు టోర్నమెంట్ అబ్జర్వర్లు డాక్టర్ సూర్యనారాయణ, సెలెక్షన్ కమిటీ మెంబర్స్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్, డాక్టర్ ఎమ్.బుచ్చిబాబు, డాక్టర్ రాజా మెరిసిన్‌బాబు, జే.ప్రేమ్‌కుమార్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందచేశారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆకే రవికృష్ణను సత్కరిస్తున్న వై.వి.ఆంజనేయులు తదితరులు

చలపతి విద్యా సంస్థలు ప్రారంభించి ముప్పై సంవత్సరాలు గడిచిన సందర్భంగా నాలుగు రోజులపాటు జరిగే చలపతి మహోత్సవ్ గురువారం లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో ప్రారంభం అయ్యింది. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు, ఆంధ్రప్రదేశ్ ఈగల్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ ఆకే రవికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మహోత్సవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైందని, నేటి యువత సినిమాల్లో చూపించే డ్రగ్స్, మాదకద్రవ్యాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు త్వరగా బానిసలు అవుతున్నారన్నారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు, మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఇలాంటి తప్పులు చేస్తే కఠినమైన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందన్నారు. ఈగల్ ఎస్‌పి కె.నగేష్‌బాబు మాట్లాడుతూ యువత టెక్నాలజీని చెడు మార్గంలో ఉపయోగిస్తున్నారని, అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ 1996లో చలపతి విద్యా సంస్థలను స్థాపించామని, ఒక స్కూల్‌తో ప్రారంభమై అంచలంచెలుగా ఎదుగుతూ నేడు పలు ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, జూనియర్ కాలేజిలు ప్రారంభించినట్లు చెప్పారు. జిల్లాలోనే కాక, రాష్ట్రవ్యాప్తంగానూ చలపతి సంస్థలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్, డీన్‌లు జి.లక్ష్మీనారాయణ, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడుకు మూడు ఆర్వోబీలు మంజూరు

గుంటూరులో ఆర్వోబీలకు ప్రత్యేక రైల్వే ప్రాజెక్టు హోదా

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు

పల్నాడు ప్రాంతంలో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు మూడుచోట్ల లెవల్ క్రాసింగ్ గేట్లు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలకు కేంద్రం ఆమోదం తెలిపింది. వీటి నిర్మాణానికి సంబంధించి గెజిట్‌ను రైల్వే శాఖ బుధవారం విడుదల చేసింది. పల్నాడులో ప్రజా సౌకర్యార్థం ఆర్‌ఓబిలు మంజూరు చేయాలని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చొరవతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతిపాదనను రైల్వే శాఖకు పంపించడం జరిగింది. ఈ కేంద్ర ప్రభుత్వం మూడు ఆరోబీలను మంజూరు చేసింది. గుంటూరు - నడికుడి రూట్‌లో సత్తెనపల్లి- అమరావతి రోడ్‌లో పెదకూరపాడు యార్డు వద్ద ఉన్న లెవల్‌క్రాసింగ్ 27 వద్ద ఒకటి, అలాగే వెన్నదేవి - కంకాణాలపల్లి రోడ్లో.. సత్తెనపల్లి - రెడ్డిగూడెం స్టేషన్ల మధ్య 40వ లెవల్ క్రాసింగ్ వద్ద రెండోది, దాచేపల్లి - కేశానుపల్లి రోడ్డులో , తుమ్మల చెరువు - నడికుడి స్టేషన్ల మధ్యలో ఉన్న 81వ లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్‌ఓబీలు మంజూరయ్యాయి.ఆర్‌ఓబిలు మంజూరు చేయటంపై ఎంపి కృష్ణదేవరాయలు హర్షం వ్యక్తం చేశారు.

రెండు ఆర్‌ఓబిలకు రైల్వే ప్రాజెక్టు హోదా..

గుంటూరులో మంజూరైన ఇన్నర్ రింగురోడ్డు, పెదపలకలూరు –పేరేచర్ల ఆర్‌ఓబికి ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా గుర్తింపు ఇస్తూ కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సాధారణంగా ఆర్‌ఓబిలకు భూసేకరణ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం అప్పగిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న సంబంధిత శాఖల నివేదికలు కేంద్రానికి పంపి, పూర్తి అనుమతులు పొందాలి. ఈ ప్రక్రియకు ఐదారు నెలల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో గుంటూరు ఎంపి, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సంప్రదించి, భూసేకరణ కోసం ఐదారు నెలల సమయం వృధా అవుతుందని, కాలయాపన తగ్గించేందుకు సహకరించాలని విన్నవించారు. స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి ఆ రెండు ప్రాజెక్టులను ప్రత్యేక రైల్వే ప్రాజెక్టులుగా గుర్తింపునిస్తూ గెజిట్ నోఫికేషన్ ఇచ్చారు. కేంద్రం ప్రత్యేక రైల్వే ప్రాజెక్టు హోదా కల్పించటంపై మంత్రి పెమ్మసాని హర్షం వ్యక్తం చేశారు.

అనధికార నీటి తరలింపును నిలిపేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ రిజర్వాయర్ల నుండి అనధికారికంగా త్రాగునీరు తరలింపు నిలిపివేయాలని, తమ రోజువారీ పర్యటనల్లో, ఆకస్మికంగా రిజర్వాయర్లను తనిఖీ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ బిఆర్ స్టేడియం రిజర్వాయర్‌ని ఆకస్మికంగా తనిఖీచేశారు.ట్యాంకర్ల ద్వారా నీటి తరలింపును పరిశీలించారు. రిజిస్టర్ ప్రకారం ఆయా ట్యాంకర్లు నీటి సరఫరా చేసినట్లు నమోదు చేసిన ప్రగతి నగర్‌కు నేరుగా వెళ్లి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌లో ట్యాంకర్ల ట్రిప్పుల నమోదు నిర్లక్ష్యంపై సంబందిత ఆప్కాస్ ఉద్యోగిని తక్షణం సదరు విధుల నుండి తొలగించి ఇతర విభాగంలో విధులు కేటాయించాలని ఎస్ఈ ని ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరాపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. రిజర్వాయర్ల నుండి అనధికార నీటి విక్రయాలు చేస్తున్నట్లు తమ దష్టికి వచ్చిందన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి వస్తే ట్యాంకర్ నంబర్, డ్రైవర్ వివరాలు, ట్రిప్పులు, సరఫరా చేసిన ప్రాంతం, ప్రజల సంతకాలు, ఫోన్ నంబర్లను పక్కాగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కీలకమైన త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంగా ఉంటే ఇంజినీరింగ్ అధికారులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు.సుద్దపల్లి డొంక రోడ్ ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనంతరం బాలాజీ నగర్, యానాది కాలని, రాజీవ్ గహకల్ప ప్రాంతాన్ని పరిశీలించి, బాలాజీ నగర్‌లో ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, రాజీవ్ గహకల్ప, యానాదీ కాలనీల్లో నూతన డ్రైన్, రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఏఈని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ చిష్టి, డిఈఈ నాగభూషణం, ఎస్-ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్టర్లు తనిఖీ చేస్తున్న కమిషనర్

నష్టపరిహారమంతా ఒకేసారి ఇవ్వాలి

పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకరరావు డిమాండ్

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు నష్టపరిహారం క్వింటా రూ.7000 చొప్పున ఒకేసారి ఏప్రిల్ మొదటి వారంలో ఇవ్వాలని పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు. బుధవారం దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజ్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతుల సమావేశం సంఘం అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో శివశంకరరావు మాట్లాడుతు మంత్రి అచ్చం నాయుడు సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం క్వింటా రూ. 7000కు మొత్తం ఒకేసారి నష్టపోయిన రైతులకు చెల్లించాలని కోరారు. 296 మంది రైతులకు రూ.15 కోట్లు బీమా మంజూరు అయ్యిందని, మరో 173 మంది రైతులకు బీమా అందవలసి ఉన్నది. బిల్డింగు సంబంధించిన బీమాపై స్పష్టత రాలేదన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతు అగ్నిప్రమాదం సంభవించే నాటికి క్వింటా రూ. 13వేలు ఉన్నప్పటికీ తక్కువ మొత్తానికి అంగీకారం జరిగిందని, మొత్తం ఒకేసారి వెంటనే చెల్లించాలని కోరారు. వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో నష్టపోవటమే కాక తదుపరి వచ్చిన వరదలకు కూడా పసుపు రైతులు నష్టపోయారని అందువలన ప్రభుత్వం స్పందించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి బాలరాజు భీమవరపు అమ్మిరెడ్డి, యార్లగడ్డ బ్రహ్మేశ్వరం, శ్రీహరి భాస్కర్ రెడ్డి, వెంకటప్ప రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

అండర్ బ్రిడ్జి నిర్మించి.. ఆర్‌ఓబి చేపట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు

శంకర విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ముందుగా రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మించాలని, ఆతర్వాతే ఆర్‌ఓబి నిర్మాణం చేపట్టాలని వివిధ ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవర్గాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశాయి. బుధవారం స్థానిక అరండల్ పేట గీత రీజెన్సీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆర్కిటెక్చర్ కె.ఎస్.ఆర్ కుటుంబరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అప్పటి ఆర్‌అండ్‌బి మంత్రి అయ్యన్నపాత్రుడు రూ.150 కోట్లతో బ్రిడ్జి కడతామని చెప్పారన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.98 కోట్లతోనే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోవడం ద్వారా భవిష్యత్తు అవసరాలకు సరిపోదని తెలిపారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేసిన తర్వాత మాత్రమే ఆర్‌ఓబి చేయాలని అధికారులకు చెప్పారన్నారు. మొదట్లో చూపించిన డిపిఆర్‌కు ఇప్పుడు ఆమోదించిన డిపిఆర్‌కు చాలా తేడా ఉందని, ఇప్పుడు ఆమోదించిన డిపిఆర్ భవిష్యత్తు అవసరాలకు ఏమాత్రం ఉపయోగ పడేవిధంగా ఉండదని అన్నారు. ఆర్‌అండ్‌బి అధికారులు ఏకపక్షం నిర్ణయాలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నందివెలుగు ఓవర్ బ్రిడ్జిలా కాకుండా, గుత్తేదారులతో కాలయాపన అవకాశం లేని ఒప్పందాలు మాత్రమే కుదుర్చుకొని నిర్మాణం జరగాలని అప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శంకర విలాస్ బ్రిడ్జి వల్ల వ్యాపారులకు నష్టంతోపాటు అరండల్ పేట, బ్రాడీపేట మధ్య అనుసంధానం దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలియజేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ అవసరం అయితే నిధులు పెంచుకొని హిందూ కాలేజి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకూ బ్రిడ్జిని పొడిగించాలని కోరారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్.ఎస్.భారవి, కె.నళినీకాంత్, మట్టపల్లి వెంకట సుబ్బారావు, నడింపల్లి గురుదత్, అవగాహన శివరామిరెడ్డి, అవధానుల హరి, మాస్టర్ మైండ్స్ ప్రకాష్, ఆడిటర్ పివి మల్లికార్జునరావు, డాక్టర్ కె.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కుటుంబరావు